సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
వైఎస్ఆర్ కడప
సోమవారం 08 డిసెంబర్ 2025
పేజీలు - 08





# పంట దిగుబడులు అధ్వానం



### మినుము సాగులో నష్టాలు
### ఎకరాకు 15 కేజీల నుంచి మూడు క్వింటాళ్లు
### పంటను వదిలేస్తున్న రైతులు

రెక్కల కష్టం రైతుకు మినుముపంట సాగులో నష్టాన్ని మిగిల్చింది ప్రస్తుతం ముమ్మరంగా జరుగుతున్న పంటనూర్పిళ్లల్లో ఎకరాకు 15 కేజీల నుంచి మూడు క్వింటాళ్ల లోపు దిగుబడులు వస్తున్నాయి అధిక వర్షాలే రైతులను నట్టేట ముంచింది కొన్ని గ్రామాల్లో పంటను అలాగే వదిలేస్తున్నారు ట్రాక్టర్ రోటవేటర్ సహాయంతో మినుము పంటను భూమిలోనే కలయ దున్నిస్తున్నారు ఇప్పటికే ఈ పంట సాగులో పెట్టిన పెట్టుబడులు కూడా రాలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఎకరాకు పంట సాగుకు 30 వేలకు పైగా పెట్టుబడులు పెట్టారు ఈ పంట నష్టాల నుంచి ఎలా గట్టెక్కాలని రైతులు దిక్కులు చూసే పరిస్థితి దాపురించింది

**రాజుపాళెం, మేజర్‌న్యూస్:** ఈ ఏడాది సెప్టెంబర్ నెలలో మినుము పంట సాగు చేసిన రైతులకు మొలక దశలో నుంచే అధిక వర్షాలు దంచిపడేశాయి ఎడతెరిపి లేకుండా కురుస్తున్నా వర్షాల వల్ల ఈ పంటకు సకాలంలో రైతులు పురుగు మందులు పిచికారి చేయలేని పరిస్థితి వచ్చింది భూమిలో తేమశాతం ఎక్కువ కావడం దోమపోటు తదితర కారణాలతో ఆ ప్రభావం పంట దిగుబడులు పైన పడింది మొక్కలు ఏపుగా పెరిగిన అందుకు తగినట్లుగా కాయలు ఏర్పడలేదు రాజుపాళెం మండలంలో అర్కటవేముల, సోమాపురం వెంగళాయపల్లె రాజుపాళెం, టంగుటూరు, కొర్రపాడు తదితర గ్రామాల్లో విస్తారంగా రైతులు మినుము పంట సాగు చేశారు సుమారుగా 4 వేల ఎకరాలకు పైబడిసాగు అయింది మినుము పంట సాగులో పియూ-31 విబిఎన్-8-10 కోటా-3 సాధారణ రకం-38 రకాలను సాగు చేశారు ఈ పంటలో ఆశించే పురుగును కట్టడి చేయాలంటేఖరీదైన మందులను పిచికారి చేస్తారు ఈ పంటపై రైతులు పురుగు మందులు మొక్క ఎదుగుదలకు న్యూట్రిన్సలను 10 రౌండ్లకు పైబడి పంటపై పిచికారి చేశారు. ఈ పంట సాగులో ఎకరాకు 8 నుంచి ..మిగతా 2పేజీలో

చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై..

# పోలీసుల విస్తృత దాడులు

### గంజాయి, మత్తు మాత్రల అక్రమ విక్రయాలపై దాడులు..23.5 కిలోల గంజాయి, 1620 మత్తు కలిగించే మాత్రలు స్వాధీనం, 9 మంది అరెస్టు
### మోటార్ వాహన చట్టం ఉల్లంఘించిన వారిపై 6527 కేసులు నమోదు, రూ.16,16,515 జరిమానా
### చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటాం జిల్లా ఎస్.పి నచికేత్ విశ్వనాథ్ హెచ్చరిక
### నవంబర్ నెలలో జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన దాడుల వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్.పి




**కడప క్రైమ్ మేజర్‌న్యూస్ :** చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్.పి నచికేత్ విశ్వనాథ్ హెచ్చరించారు. జిల్లాలో నవంబర్ నెలలో చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై జిల్లా పోలీస్ శాఖ జరిపిన దాడుల వివరాలను వివరించారు.

**గంజాయి విక్రయాలపై విస్తృత దాడులు.**

గంజాయి విక్రయాలపై విస్తృత దాడులు నిర్వహించి 23.5 కిలోల గంజాయి, 1620 మత్తు కలిగించే మాత్రలు స్వాధీనం చేసుకుని 9 మందిని అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు.

**గంజాయి, ఇతర మత్తు పదార్థాలు వినియోగంపై జిల్లా వ్యాప్తంగా డ్రోన్ కెమెరాలతో పహారా**

కడప నగరంతో పాటు జిల్లాలోని అన్ని పట్టణాల్లోని పాడుబడ్డ భవనాలు, బహిరంగ ప్రదేశాలు, ఇతర గంజాయి, ఇతర మత్తు పదార్థాలు ..మిగతా 2పేజీలో

ఘనంగా వైయస్ జార్జిరెడ్డి 2లో

# వర్ధంతి వేడుకలు

నివాళులర్పించిన వైయస్ విజయమ్మ వైయస్ జార్జిరెడ్డి సతీమణి వైయస్ భారతమ్మ

పులివెందుల మేజర్‌న్యూస్:



ప్రజా జీవనం..

# నరకమేనా!

### వర్షం వస్తే రోడ్లన్నీ బురదమయం
### నిత్యం సమస్యలతో ప్రజలు సతమతం
### పట్టించుకోని అధికారులు



**కడప రూరల్, మేజర్‌న్యూస్:** పేరుకే నగరం, శివారు కాలనీలలో మౌలిక వసతుల మాట అటు ఉంచితే, కనీస వసతుల కల్పనకు దూరం, దూరం. వేసవిలో వీధుల రోడ్లు దుమ్ము, దూళి మయం. వర్షాలు కురిస్తే బురదమయం. కాలనీలు పరికించి చూస్తే నగరం మేడిపండు చందం, ఇది నగ్నసత్యం. వివరాల్లోకెళితే నగర శివారులో వెలసిన కాలనీల పరిస్థితి దయనీయం. అందులో ఉక్కాయ పల్లి లే అవుట్‌లో వెలసిన వైఎస్ఆర్ కాలనీ ఒకటి. ప్రభుత్వాలు మారినా ఇప్పటికీ అభివృద్ధికి నోచుకోక, సమస్యలతో కొట్టుమిట్టాడుతుంది. గత ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో కాలనీకి ..మిగతా 2పేజీలో

కేంద్ర మంత్రి ఎంపీ రమేష్ నాయుడు

# మాతృమూర్తికి ఘన నివాళులు

### పోట్లదుర్తి గ్రామాన్ని సందర్శించి ఎంపీలు కేంద్ర మంత్రి
### ఎంపీ రమేష్ నాయుడు తల్లి చిత్రపటానికి నివాళులర్పించి పరామర్శించారు
### ఎంపీ రమేష్ నాయుడు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన ఎంపీలు మంత్రులు



**ఎర్రగుంట్ల, మేజర్‌న్యూస్:** అనకాపల్లి ఎంపీ రమేష్ నాయుడు మాతృమూర్తి రత్నమ్మకు కేంద్రమంత్రి కమలేష్ పాస్వాన్, పరమేష్ వర్మాలు లోతోపాటు ఎంపీలు ఘన నివాళులర్పించారు. ఆదివారం మండల పరిధిలోని పోట్లదుర్తి గ్రామాన్ని వివిధ రాష్ట్రాలకు ..మిగతా 2పేజీలో

వైయస్సార్సీపి..

# గ్రామ కమిటీల ఎన్నిక

ఎమ్మెల్యే డాక్టర్ దాసరి సుధ

పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్:




8లో

# ప్రజా జీవనం నరకమేనా!

(మొదటి పేజీ తరువాయి)




ప్రధాన రోడ్డు బైపాస్ నుండి సీసీ రోడ్డు ఏర్పాటు చేసి చేతులు దులుపుకుంది. అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం అదే తరహాలో ప్రధాన రోడ్డుకు ఉత్తర వైపు వీరి కి సీసీ రోడ్డు గత నెలలో ఏర్పాటు చేసింది. ఇలా ఒక్కో పార్టీ అధికారంలోకి వస్తే కాసింత అభివృద్ధి ముక్కు బడిగా చేయడం పరిపాటిగా మారినట్లుంది. ఐదేన్లకు ఒక వీధిలో సీసీ రోడ్డు ఏర్పాటు అయితే ఎన్ని ఏళ్లకు పూర్తిస్థాయిలో కాలనీ వాసులకు వసతులు కల్పించబడతాయో అన్న అనుమానాలు కలగక మానదు. వీధుల్లోనే రోడ్లన్నీ వర్షం వచ్చి వెలసి నెలలు గడిచిన నిలిచిన నీరు రోడ్లపై గుంతల్లో ఇంకక నిలువ ఉండడం, కాలు తీసి కాలు పెట్టే అందుకు వీలు లేనందు విధంగా బురదమయంగా మారడంతో రాకపోకలకు ఆలోచించాల్సిన పరిస్థితి నెలకొంది. గత్యంతరం లేక ఉండక తప్పడం లేదని, నడకే కష్టం, వాహనాలు వస్తే మరో వాహనం లాగాల్సిన దుస్థితి లో రోడ్ల పరిస్థితి ఉందని స్థానికులు పెదవి విరుస్తున్నారు. నివాసాల్లోని వృధా నీరు తొలగేందుకు మురుగు కాలువలు లేనందున ఎక్కడపడితే అక్కడ కాళీ జాగాల్లో చేరిన మురుగునీరు దుర్గంధం వెదజల్లుతుంది. వర్షాలు కురియడంతో పలు వీధుల్లో నడిచే అందుకు లేకుండా పిచ్చి మొక్కలతో రోడ్లు, ఖాళీ జాగాలు అడవిని తలపిస్తున్నాయి. అపరిశుభ్రతల వల్ల దోమలు విపరీతంగా ఉన్నప్పటికీ నియంత్రణకు ఏమాత్రం చర్యలు చేపట్టడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. కాలనీలో నిద్ర చేస్తే మా బాధలు తెలుస్తాయని, ఒక్క నీటి సరఫరా, విద్యుత్తు తప్ప ఏం వసతులు కల్పించారని ప్రశ్నిస్తున్నారు. రోడ్లపై ఏర్పడిన గుంతల్లో నీరు నిలువ లేకుండా గుంతలను మట్టితో చదును చేసిన కాసింత సౌకర్యంగా రోడ్లు మారతాయన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అసౌకర్యాల నడుమ కొట్టుమిట్టాడుతున్న కాలనీలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి, కనీస వసతులు కల్పించాలని కాలనీల ప్రజలు కోరుతున్నారు.

## పంట దిగుబడులు అధ్వాన్నం

(మొదటి పేజీ తరువాయి)




10: క్వింటాళ్లవరకు దిగుబడులు రావాల్సి ఉండగా 15 కేజీల నుంచి 3 క్వింటాళ్ల వరకు ప్రస్తుత నూర్పుల్ల వల్ల ఆ దిగుబడులు వస్తున్నాయని రైతులు తెలిపారు ప్రతి ఏటా గిట్టుబాటు గాని ధరలు పకృతి వైపరీత్యాలు వల్ల మినుము రైతులు అతలాకుతులమవుతున్నారు. ప్రభుత్వాలు పంట నష్టాన్ని అంచనా వేసి పరిహారం అందించాలని ఈ ప్రాంత మినుము రైతులు విజ్ఞప్తి చేసుకుంటున్నారు.

## ఘనంగా వైయస్ జార్జిరెడ్డి వర్ధంతి వేడుకలు



**పులివెందుల మేజర్‌న్యూస్:** దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి సోదరుడు వైయస్ జార్జి రెడ్డి వర్ధంతి వేడుకలను పులివెందుల పట్టణంలో ఘనంగా నిర్వహించారు. వైయస్ జార్జ్ రెడ్డి వర్ధంతి సందర్భంగా పట్టణంలోని డిగ్రీ కళాశాల రోడ్డులో ఉన్న వైయస్ సమాధుల బర్రెల గ్రౌండ్లో పులివెందుల మాజీ ఎమ్మెల్యే వైయస్ విజయమ్మ వైయస్ జార్జిరెడ్డి సతీమణి వైయస్ భారతమ్మ తో పాటు వైఎస్ రాజశేఖర్ రెడ్డి సోదరులు వైయస్ సుదీకర్ రెడ్డి జార్జ్ రెడ్డి సమాధికి పూలమాలవేసి ఘనంగా సుదీకర్ రెడ్డి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చర్చి ఫాదర్స్ ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు కుటుంబ సభ్యుల సమాధులకు పూలమాలవేసి నివాళులర్పించారు కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై

# పోలీసుల విస్తృత దాడులు

(మొదటి పేజీ తరువాయి)

సేవించేందుకు అవకాశం ఉన్న 180 ప్రదేశాలను( హాట్ స్పాట్స్) గుర్తించి అత్యాధునిక డ్రోన్ కెమెరాల ద్వారా ఈగల్, నార్కోటిక్ కంట్రోల్ సెల్, పోలీసు అధికారులు సంయుక్తంగా నిఘా ఉంచుతూ దాడులు చేస్తున్నారు. స్కూల్స్, కళాశాలలో 11 విద్యా సంస్థల్లో గంజాయి, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. నివారణ.. నిఘా.. నియంత్రణ అనే లక్ష్యంతో చర్యలు చేపట్టారు. ఎక్కడైనా మాదక ద్రవ్యాలు లేదా గంజాయి గురించిన సమాచారాన్ని టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు తెలియ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని భరోసా ఇస్తున్నారు.

### క్రికెట్ బెట్టింగ్, మట్కా, గ్యాంబ్లింగ్ పై ముమ్మర దాడులు

జిల్లాలో క్రికెట్ బెట్టింగ్ కు పాల్పడుతున్న 8 మందిని అరెస్ట్ చేసి రూ.16,84,000 స్వాధీనం చేసుకోవడం జరిగింది. జూదమాడుతున్న మొత్తం 222 మందిని అరెస్టు చేసి రూ. 5,93,150 నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. మట్కా నిర్వాహకులపై దాడులు చేసి మొత్తం 19 మందిని అరెస్టు చేసి రూ. 64,520 నగదు స్వాధీనం చేసుకున్నారు. కోడిపందేలు ఆడుతున్న 10 మందిని అరెస్ట్ చేసి రూ. 6,500 నగదు స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు.చట్టవ్యతిరేక కార్యకలాపాలు మరియు నేరాల అడ్డుకట్టకు ముందస్తు చర్యలో భాగంగా రౌడీ షీటర్లు, ట్రబుల్ మాంగర్లు, అనుమానితులు, పాత కేసుల్లోని నిందితులపై ప్రత్యేక నిఘా వేసి ముందస్తు జాగ్రత్తలు చేపట్టారు. జిల్లాలోని 5 పోలీస్ సబ్ డివిజన్లలో 580 మందికి కౌన్సిలింగ్ నిర్వహించారు. జిల్లాలోని 5 సబ్ డివిజన్లలో నవంబర్ నెలలో మైనర్ డ్రైవింగ్ చేస్తున్న 200 మంది పిల్లలు, వారి ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకుని తల్లిదండ్రులకు పోలీసు అధికారులు కౌన్సిలింగ్ నిర్వహించారు. మరోసారి మైనర్లకు వాహనాలిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

### హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపే వారిపై కేసులు

హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడిపే వారికి హెల్మెట్ ధారణపై అవగాహన కల్పిస్తున్నారు. నిబంధనలు ఉల్లంఘించిన 81 మందిపై కేసులు నమోదు చేసి రూ.93,585 జరిమానా విధించడం జరిగింది. కంపెనీ ఫిట్టెడ్ సైలెన్సర్లను తీసివేసి అధిక శబ్దాలు చేస్తూ తిరుగుతున్న ద్విచక్ర వాహనాలకు చెందిన 100 కు పైగా సైలెన్సర్లను రోడ్డు రోలర్ ద్వారా ధ్వంసం చేశామని తెలిపారు.

### బహిరంగ మద్యపానం పై దాడులు

బహిరంగ ప్రదేశాల్లో మద్యపానంపై పోలీస్ సిబ్బంది గస్తీ తిరుగుతూ ముమ్మర దాడులు నిర్వహించి 354 మందిపై కేసులు నమోదు చేశారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న 149 మందిపై కేసులు నమోదు చేశారు. మోటార్ వాహన చట్టం (ఎం.వి యాక్ట్) ఉల్లంఘించిన వాహనదారులకు 6527 కేసులు నమోదు చేసి రూ.16,16,515 జరిమానా విధించడం జరిగిందని పేర్కొన్నారు. జిల్లాలో ఎక్కడైనా చట్టవ్యతిరేక కార్యకలాపాలు జరిగినట్లు గుర్తిస్తే ప్రజలు వెంటనే డయల్ 112 కు సమాచారమివ్వాలని జిల్లా ఎస్.పి సూచించారు. సమాచారమిచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

# కేంద్ర మంత్రి, ఎంపీలు ఎంపీ రమేష్ నాయుడు మాతృమూర్తికి ఘన నివాళులు





(మొదటి పేజీ తరువాయి)

చెందిన ఎంపీలతో పాటు కేంద్ర మంత్రి సందర్శించి అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ నాయుడు తల్లి రత్నమ్మకు ఘనంగా నివాళులర్పించారు. ఇటీవల సీఎం రమేష్ నాయుడు తల్లి రత్నమ్మ అనారోగ్యముతో మృతి చెందిన విషయం తెలిసిందే. ఆ విషయం తెలుసుకున్న తర్వాత వివిధ రాష్ట్రాలకు చెందిన 13 మంది ఎంపీలు వారిలో కేంద్ర మంత్రులు కమలేష్ పాశ్వాన్ , పర్వేష్ వర్మలు ఎంపీలు నిషి కాంత్ దూబే , అనుకాంత్ దూబే, రాహుల్ కస్వాన్, భోలా సింగ్, సంజయ్ జైస్వాల్, నీరజ్ శేఖర్, మహేష్ యాదవ్, సతీష్ గౌతమ్, సుప్రియా సూలే, శ్రీకాంత్ షిండే లు , మాజీ ఎంపీ సంజీవ్ బల్యాన్లు వచ్చి అనకాపల్లి ఆయన సోదరుడు సురేష్ నాయుడును పరామర్శించారు.

కేంద్ర మంత్రులతో పాటు ఇతరులు అధికారులు పోట్లదుర్తి గ్రామానికి వచ్చి రత్నమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించి సీఎం రమేష్ నాయుడు ను పరామర్శించి, సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా జమ్మలమడుగు డిఎస్పి వెంకటేశ్వరరావు, ఆర్డిఓ సాయిశ్రీ , ఎర్రగుంట్ల సీఐ విశ్వనాథ్ రెడ్డి , ఎర్రగుంట్ల తాహసిల్దార్ శోభన్ బాబులతో పాటు ఇతర అధికారులు ప్రోటోకాల్ తో పాటు బందోబస్తు నిర్వహించారు.

# మండల సేవలకు గుర్తింపు

## ఎస్సై ఒబన్నకు అభినందనలు - ఘనంగా సన్మానించిన స్థానిక నేతలు

**వల్లూరు మేజర్‌న్యూస్** : వల్లూరులో ఎస్ఐగా విధులు నిర్వహించిన పెద్ద ఒబన్న కడప ఎస్బి స్టేషన్‌కు బదిలీపై వెళ్తుండగా, ఆయనను వల్లూరు మండల టిడిపి అధ్యక్షుడు, సొసైటీ చైర్మన్ లేబాక నాగేశ్వర్ రెడ్డి, పలువురు నేతలు కలిసి ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగా నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ వల్లూరు మండలంలో ఎస్ఐ ఒబన్న సేవలు ప్రశంసనీయమని, ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించడం ద్వారా ఆయన ప్రజలకు చేరువైన అధికారిగా నిలిచారని అన్నారు, క్రమశిక్షణ, కష్టనష్టాలు లెక్కచేయకుండా పని చేసిన విధానం ప్రశంసనీయం అని పేర్కొన్నారు, భవిష్యత్తులో మరింత ఉన్నతస్థాయిలో సేవలు అందించాలని కోరుకున్నారు, కార్యక్రమంలో స్థానిక నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు..



# మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోండి

**నేడు సభాభవన్ లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ నిర్వహణ**
**ప్రతి సోమవారం ఉ॥ 9.30 నుంచి ఉ.10 గంటల వరకు డయల్ యువర్ కలెక్టర్**
**ఫోన్ చేయవలసిన ల్యాండ్ లైన్ నెం.08562-244437**
**డీఆర్వో విశ్వేశ్వర నాయుడు**

కడప, మేజర్‌న్యూస్ : ప్రజాసమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఇప్పటికే ప్రారంభించిన మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించు కోవాలని డీఆర్వో విశ్వేశ్వర నాయుడు ఆదివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నెంబర్ కు కాల్ చేయవచ్చునన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని డిఆర్వో కోరారు.

సభాభవన్‌లో పిజిఆర్ఎస్ నిర్వహణ :

ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను ఈ సోమవారం సభాభవన్ లో నిర్వహిస్తున్నట్లు డీఆర్వో విశ్వేశ్వర నాయుడు తెలిపారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చును "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు మండల, మున్సిపల్ స్థాయిలో కూడా నిర్వహిస్తామన్నారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో కూడా సమర్పించుకోవచ్చునన్నారు

**డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమం:**

డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమాన్ని సోమవారం ఉదయం 9.30 నుండి 10 గంటల వరకు జరుగుతుందన్నారు.ప్రజలు 08562-244437 ల్యాండ్ లైన్ నెంబరుకు ఫోన్ చేసి తమ సమస్యలను విన్నవించుకోవచ్చునన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గుర్తించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డీఆర్వో ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# గవి మల్లేశ్వరుడికీ ఆరుద్ర నక్షత్ర పూజలు

## భక్తులకు తీర్థ ప్రసాదాలు



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** స్థానిక పాపాఘ్ని నది ఒడ్డున వెలసిన దుర్గా గవిమల్లే శ్వర స్వామికీ ఆరుద్ర నక్షత్రం పూజలు నిర్వహించారు. ఆదివారం అర్చకుడు దుర్భాక ప్రసాద్ శర్మ నేతృత్వంలో అభిషేకం తదితర విశేష పూజలు నిర్వహించినట్లు ఆలయ ఛైర్మన్ రాఘవేంద్ర ప్రసాద్ వెల్లడించారు. స్వామి వారిని ప్రత్యేక అలంకరణ చేసి భక్తులకు దర్శన భాగ్యం కల్పించామన్నారు. అనంతరం తీర్థ ప్రసాదాలను అందజేశామన్నారు.

# పిఎం ఫసల్ బీమా గడువు పెంచాలి

**రైతు విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి మస్తాన్ రెడ్డి**



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** ప్రధాన మంత్రి ఫసల్ బీమా గడువు పెంచాలని వైఎస్ఆర్సీపి రైతు విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి మస్తాన్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రబీలో జిల్లా వ్యాప్తంగా బుడ్డశనగ, మినుము, నువ్వులు, జొన్న, వేరుశెనగ పంటలను రైతులు అత్యధికంగా సాగు చేశారన్నారు. ఫసల్ భీమా ఈనెల 15వ తేదీ లోపు ప్రీమియం చెల్లించాలని అధికారులు తెలిపారన్నారు. అయితే రైతు సేవా కేంద్రాల వెళ్లినప్పుడు, సిబ్బంది షోయింగ్ సర్టిఫికేట్ ఇచ్చేదానికి తమకు అధికారులు చెప్పలేదన్నారు. కేవలం వారం రోజులు మాత్రమే ఫసల్ భీమాకీ గడువు ఉందని, జిల్లా వ్యాప్తంగా లక్షల్లో రైతులు అన్ని పంటలు వేశారన్నారు. దీనిపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి, వచ్చే నెల జనవరి 10 వరకు గడువు పెంచేందుకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా గత ఏడాది రబీ సీజన్ పంట భీమా విడుదల చేయాలని రైతుల తరుపున డిమాండ్ చేశారు.

# అనాథ వృద్ధాశ్రమానికీ బియ్యం పంపిణీ

## జనసేన నేత దాసరి రవిశంకర్



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** స్థానిక మథర్ థెరిస్సా ఛారిటబుల్ ట్రస్ట్ అనాథ వృద్ధాశ్రమానికీ బియ్యం పంపిణీ చేసినట్లు జనసేన నేత డా.దాసరి రవిశంకర్ అన్నారు. ఆదివారం ఆశ్రమ నిర్వాహకుడు అల్ఫాన్స్ రెడ్డికీ 150 కేజీల బియ్యం బస్తాలు అందజేశారు. ఈ సందర్భంగా డా.రవిశంకర్ మాట్లాడుతూ శబరిమల అయ్యప్పస్వామి దర్శనానికి వెళ్తున్న సందర్భంగా అనాథవృద్ధులకు బియ్యం పంపిణీ చేశామన్నారు. అలాగే సమాజంలోని నిరాశ్రయులు, అనాథల పట్ల ప్రేమ, ఆప్యాయత చూపడం అవసరమన్నారు. వీరి పట్ల ప్రతి ఒక్కరూ శ్రద్ధ చూపాలని పిలుపునిచ్చారు. మానవ సేవే మాధవ సేవగా భావించినప్పుడే సమాజాభివృద్ధికి తోడ్పాటు అందించినట్లు అవుతుందన్నారు.

# వార్డెన్‌లకు జీతాలు విడుదల చేయాలి

**ఆర్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షులు జగన్**



**రాజుపాళెం, మేజర్‌న్యూస్:** హాస్టల్ వార్డెన్లకు సమయానికి జీతాలు రాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులు జగన్ ఒక ప్రకటనలో తెలిపారు సోషల్ వెల్ఫేర్ బీసీ వెల్ఫేర్ వార్డెన్లు సమయానికి జీతాలు రాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు, ప్రతి వార్డెన్ ఒకటో తేదీ నుండి 5వ తేదీ వరకు ఈ ఎం ఐ లు పెట్టుకోవడం వల్ల జీతాలు పడకపోవడంతో వారు తీసుకున్న లోన్లు పరంగా చెక్కు బౌన్స్అవుతున్నాయన్నారు, ఒకపక్క బీసీ వెల్ఫేర్ సోషల్ వెల్ఫేర్ ఐదు ఆరు నెలల నుండి బిల్లులు రాక అవస్థలు గురవుతూ అప్పులు తెచ్చి విద్యార్థులకు అన్నం పెడుతున్నారని ఏదో జీతం వస్తే కొద్దిగా ఇబ్బందులు తగ్గుతాయని ఉద్దేశంతో ఎదురు చూస్తూ ఉంటే 8వ తేదీ గడుస్తున్న ఇంతవరకు జీతాలు రాలేదన్నారు వార్డెన్లకు జీతాలు రాకపోవడంతోఆందోళన చెందుతున్నారని తక్షణమే ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ వార్డెన్‌లకు జీతాలు విడుదల చేయాలన్నారు.

# అట్లూరు ఎస్సైగా నాగకీర్తన బాధ్యతలు



**అట్లూరు, మేజర్‌న్యూస్:** అట్లూరు మండల పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా నాగ కీర్తన ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఎస్సై బదిలీలలో భాగంగా రాజుపాలెం పోలీస్ స్టేషన్ నుండి అట్లూరుకు వచ్చారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు. మండలంలో ఎక్కడైనా కూడా అసాంఘిక కార్యక్రమాలు, జూదం, అక్రమ మద్యం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. నేరాలను అదుపులో ఉంచడానికి తన వంతు కృషి చేస్తానని ఎవరైనా చట్టాన్ని అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు అనంతరం పోలీస్ సిబ్బంది నూతన ఎస్సై కు శుభాకాంక్షలు తెలిపారు ఇక్కడ పనిచేస్తున్న ఎస్సై బి.రామకృష్ణ కడప టూ టౌన్ పోలీస్ స్టేషన్‌కు బదిలీపై వెళ్లారు.

# క్వాంటం రంగంలో విధ్యార్థుల సామర్థ్యం కనిపిస్తోంది

## ఐటి సంస్థ ఫౌండర్ డా.జ్ఞాన్‌యల్లా



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** క్వాంటం రంగంలో భవిష్యత్‌ని ముందుకు తీసుకెళ్లేం దుకు ఆర్జియూకేటీ విద్యార్థుల్లో స్పష్టమైన సామర్థ్యం కనిపిస్తోందని ఐక్యూ లీప్ ఐటి సంస్థ ఫౌండర్ డా.జ్ఞాన్‌యల్లా అన్నారు. ఆదివారం ట్రిపుల్ ఐటీ ఆర్కేవ్యా లీలో ఆధునిక క్వాంటం అల్గారిథంలపై విద్యార్థులు ఐదో రోజు శిక్షణ పొందా రు. అల్గారిథంలపై సిద్ధాంతం, సమస్య పరిష్కార విధానం, క్వాంటం వేగవంతత సాధించే మార్గాలను స్పష్టం చేశారు. లోతైన అవగాహన, అనుభవాత్మక శిక్షణను అందించారు. మరిన్ని పరిశోధనాత్మక, సాంకేతిక సెషన్లు కొనసాగుతాయని నిర్వాహకులు వివరించారు.

# మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలి

**మాజీ ఎమ్మెల్యే వైయస్ విజయమ్మ - టైలరింగ్,ఎంబ్రాయిడరీ,బ్యూటీ పార్లర్ శిక్షణ ప్రారంభం**
**వైయస్ జార్జి రెడ్డి వర్ధంతి సందర్భంగా అన్నదానం,దుస్తుల పంపిణీ**



**కడప టౌన్, మేజర్‌న్యూస్:** ప్రతి మహిళ ఆర్థికంగా బలోపేతం అయితేనే దేశ అభివృద్ధి సాధ్య మవుతుందని. ఇలాంటి ఉచిత శిక్షణలను సద్వినియోగం చేసుకొని అన్ని విధాల అభివృద్ధి చెందాలని దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి సతీమణి, పులివెందుల మాజీ ఎమ్మెల్యే వైయస్ విజయమ్మ అన్నారు. ఆదివారం రిమ్స్ సమీపం లోని పుట్లంపల్లిలో వైఎస్ జార్జిరెడ్డి 26వ వర్ధంతి సంధర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఇందిరా మహిళా మండల అధ్యక్షురాలు వైయస్ భారతమ్మ ఆధ్వర్యంలో దివ్యాంగులు, అంధులకు దుస్తులు పంపిణీ చేశారు. మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ, ఎంబ్రాయిడరీ బ్యూటీ పార్లర్ శిక్షణలను ఆమె ప్రార్ధన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన విజయమ్మ మాట్లాడుతూ తమ బావ వైఎస్ జార్జిరెడ్డి మన మధ్య లేకున్నా తమ సోదరి వైయస్ భారతమ్మ ఆయన ఆశయ సాధనకు పాటుపడుతున్నారని కొనియాడారు. వివిధ రకాల సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహిస్తూ పేద, మధ్య తరగతి ప్రజలకు భారతమ్మ అండగా నిలుస్తున్నారని అభినందించారు. ఇందిరా మహిళా మండలి ఆధ్వర్యంలో వారు చేస్తున్న సామాజిక సేవ కార్యక్రమాలకు తాము ఎల్లవేళలా అండగా ఉంటామని తెలిపారు.ఈ ఉచిత శిక్షణను మహిళలు సద్వినియోగం చేసుకొని ఆర్థిక స్వావలంభన సాధించాలని సూచించారు. ఇందిరా మహిళా మండలి అధ్యక్షురాలు,దివంగత వైయస్ జార్జి రెడ్డి సతీమణి వైయస్ భారతమ్మ మాట్లాడుతూ తాను చేస్తున్న సేవా కార్యక్రమాలకు వైయస్ విజయమ్మ అందిస్తున్న సహకారం మరువలేనిదన్నారు. భవిష్యత్తులో మరిన్ని శిక్షణలను ఈ ప్రాంతంలో ఇచ్చి మహిళలను అన్ని విధాల తీర్చిదిద్దుతామని తెలిపారు. వైయస్ జార్జి రెడ్డి వర్ధంతి సందర్భంగా దుస్తుల పంపిణీ,అన్నదానం చేయడంతో పాటు మహిళలకు ఉచిత శిక్షణను ప్రారంభించడం తమకెంతో సంతోషంగా ఉందన్నారు. పీపుల్స్ యాక్షన్ ఇన్ డెవలప్మెంట్ అధ్యక్షులు కె. నాగేశ్వర రెడ్డి మాట్లాడుతూ కరోనా సమయంలో ఇందిరా మహిళా మండలి ఆధ్వర్యంలో వేలాది మందికి వైయస్ భారతమ్మ అన్నదానం పెయిడ్ సంస్థ ద్వారా జరిపించారని గుర్తు చేశారు. వైయస్ విజయమ్మ చేతుల మీదుగా ఉచిత శిక్షణలు ప్రారంభం కావడం శుభ సూచికమన్నారు. వైయస్ విజయమ్మ హ,వైయస్ భారతమ్మలు చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలు అభినందనీయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో వైఎస్ సుధీర్ రెడ్డి తో పాటు పెద్ద ఎత్తున దివ్యాంగులు, అంధులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# పార్టీ బలోపేతానికి కృషి



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** పులివెందుల నియోజకవర్గంలో వైఎస్ఆర్సిపి పార్టీ బలోపితానికి తన వంతు కృషి చేస్తానని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర సమీక్ష తన వంతు కృషి చేస్తానని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా నియమించిన సుంకర రవికుమార్ అన్నారు. ఆదివారం కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి నివాసంలో అవినాష్ రెడ్డిని శాలువాతొ కప్పి ఘనంగా సన్మానించారు. సందరరేగా ఆయన మాట్లాడుతూ నాపై నమ్మకంతో రాష్ట్ర పదవి ఇచ్చినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డితో పాటు వైఎస్ఆర్సిపి నాయకుడు వైఎస్ భాస్కర్ రెడ్డి వైఎస్ మధుసూదన్ రెడ్డి వైయస్ మనోహర్ రెడ్డి దేవి రెడ్డి శివశంకర్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ తోపాటు వైఎస్ఆర్సిపి నాయకులకు కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపితం చేసే విధంగా పార్టీ కోసం కష్టపడి పనిచేసి పార్టీకి మంచి పేరు తీసుకొచ్చే విధంగా పని చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కార్తీక్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్యాస్ ఏజెన్సీల అత్యాశ

## ఒక్కో సిలిండర్‌పై రూ.50 ముక్కుపిండి వసూలు చేస్తున్న ఏజెన్సీలు

### పీసీసీ డెలిగేట్ వేలూరు శ్రీనివాస్ రెడ్డి



**పులివెందుల మేజర్‌న్యూస్ :** వంటగ్యాస్ సరఫరా ఏమో కానీ దారుణమైన దోపిడీ కొనసాగుతున్నదిఅని ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం తరచూ సిలిండర్ రేట్లను పెంచుతూ వాతలు పెడుతున్నది. మరోవైపు గ్యాస్ ఏజెన్సీలు సైతం వినియోగదారులను నిలువునా దోచుకుంటున్నాయి. పులివెందులలో హెూం డెలివరీ పేరిటా ఒక్కో సిలిండర్‌పై రూ. 50 చొప్పున అదనంగా వసూలు చేస్తున్నాయి అని పీసీసీ డెలిగేట్ వేలూరు శ్రీనివాస్ రెడ్డి అన్నారు కేంద్ర ప్రభుత్వ తీరుతో సామాన్యులు చితికి పోతున్నారు. ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నారు. వంట గ్యాస్ ధరల పెంపుతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అదే సమయంలో గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకుల తీరుతోనూ తీవ్రంగా నష్టపోతున్నారు. వాస్తవానికి ఎలాంటి రవాణా చార్జీలు లేకుండా గ్యాస్ సిలిండర్లను ఉచితంగా సరఫరా చేయాల్సి ఉంటుంది. కానీ, గ్యాస్ డీలర్లు హెూం డెలివరీ పేరిట ఇష్టానుసారంగా దోచుకుంటున్నారు. నిర్వాహకులు చేస్తోన్న అక్రమ దోపిడీతో వినియోగదారులపై ఏటా కోట్లాది రూపాయలు అదనపు భారం పడుతున్నది. ఎల్పీజీ సిలిండర్లను వినియోగదారులకు సరఫరా చేయడం ద్వారా సంబంధిత చమురు సంస్థల నుంచి గ్యాస్ ఏజెన్సీలకు కమీషన్ వస్తుంది. వినియోగదారుడు చెల్లించే మొత్తంలో సిలిండర్ సరఫరాకు సంబంధించిన రుసుము కూడా అంతర్లీనంగా ఉంటుంది. ఇంటికే సిలిండర్ తెచ్చి ఇవ్వాల్సిన గ్యాస్ ఏజెన్సీలు మధ్యలో డెలివరీ బాయ్స్ రూపంలో ఇష్టానుసారంగా దోపిడీ చేస్తున్నాయి. ఈ విషయంపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోకుంటే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజలతో కలిసి ధర్నాలు నిర్వహిస్తామని అధికారులను హెచ్చరించారు.

# ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

### కన్వీనర్ రామమునిరెడ్డి

### లబ్ధిదారులకు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ



**వేంపల్లె మేజర్‌న్యూస్:** ఓ వైపు అభివృద్ధి మరోవైపు ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని వేంపల్లె మండలం టిడిపి కన్వీనర్ రామమునిరెడ్టి అన్నారు. ఆదివారం స్థానిక ఆ పార్టీ కార్యాలయంలో లబ్ధిదారులకు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సిఎం సహాయ నిధి పేదలకు వరం లాంటిదని, వైద్య పరంగా ఆపదలో ఉన్న వారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ప్రామాణికంగా సిఎం రిలీఫ్ ఫండ్ నిధులు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నేత మహమ్మద్ షబ్బీర్, ఉపాధ్యక్షుడు వీరభద్ర, పట్టణ అధ్యక్షుడు నామా వేమకుమార్, నాయకులు మహమ్మద్, దక్కారమేష్, జబిబుల్లా, బాలకృష్ణారెడ్డి, ఫయాజ్, యాసిన్, మాబుషరీఫ్, భాస్కర్, అంజీ తదితరులు పాల్గొన్నారు.

# బి కోడూరు ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన సూర్యనారాయణ రెడ్డి..!



**బి కోడూర్ మేజర్‌న్యూస్ :** బద్వేల్ నియోజకవర్గ పరిధిలోని బి కోడూరు మండలం ఎస్సైగా సూర్యనారాయణ రెడ్డి ఆదివారం బాధ్యతలు చేపట్టారు. బదిలీలో భాగంగా వేంపల్లిలో విధులు నిర్వహిస్తున్న సూర్యనారాయణ రెడ్డిని బద్వేల్ నియోజకవర్గం బి కోడూరు కి బదిలీ చేయడంతో ఆయన ఆదివారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బి కోడూరు మండల పరిధిలో ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలకు తావివ్వని అటువంటి వారిపై కఠిన చర్యలు తప్పవని ఆయన తెలిపారు.ఏదైనా సమస్యలు ఉంటే ఫిర్యాదారులు స్వయంగానేరుగా నన్ను కలిసి మీసమస్యను వివరించుకోవచ్చని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం పోలీస్ స్టేషన్ సిబ్బంది ఆయనను కలిసి అభినందనలు తెలిపారు.

# ఎల్లవేళలా అండగా ఉంటాం

### - టిడిపి ఇంఛార్జీ బిటెక్ రవి



**వేంపల్లె మేజర్‌న్యూస్ :**తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు, నాయకులకు ఎల్లవేళలా అండగా ఉంటామని ఆ పార్టీ పులివెందుల నియోజకవర్గం ఇంచార్జీ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి(బిటెక్ రవి)అన్నారు. ఆదివారం చక్రాయపేట మండలంలో టిడిపి కార్యకర్త రెడ్డయ్య ఇటివల మరణించారు. ఈ విషయం తెలుసుకున్న ఇంఛార్జి బిటెక్ రవి, మృతుని కుటుంబాన్ని పరామర్శించి ధైర్యాన్ని కల్పించారు. అలాగే కొండవాండ్లపల్లి గ్రామానికి చెందిన పట్టెం అశోక్ ఇటివల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. అశోక్ ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీసి, త్వరగా కోలుకోవాలని, ప్రజా సేవల్లో పాల్గొన్నాలని బిటెక్ రవి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చట్ట విరుద్ధ చర్యలపై కఠిన వ్యవహారమే లక్ష్యం

### వల్లూరు ఎస్ఐగా బాధ్యతలు - ఎస్ఐ రేనాటి శివనాగిరెడ్డి



**వల్లూరు మేజర్‌న్యూస్ :** వల్లూరు పోలీస్ స్టేషన్లో నూతన ఎస్ఐగా రేనాటి శివ నాగిరెడ్డి ఆదివారం ఉదయం బాధ్యతలు స్వీకరించారు, ఇప్పటివరకు వల్లూరులో ఎస్ఐగా పనిచేసిన పెద్ద ఒబన్న బదిలీపై కడప స్పెషల్ బ్రాంచ్‌కు వెళ్లగా, తాళ్ల ప్రొద్దుటూరు పోలీస్ స్టేషన్ నుంచి బదిలీపై వచ్చిన శివ నాగిరెడ్డి బాధ్యతలు చేపట్టారు, ఈ సందర్భంగా ఎస్ఐ శివనాగిరెడ్డి మాట్లాడుతూ క్రిమినల్ కార్యకలాపాలు, గంజాయి రవాణా, వ్యాపారం, జూదం మరియు ఇతర చట్టవిరుద్ధ చర్యలపై కఠినంగా వ్యవహరిస్తామని, అక్రమణా అయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు, ప్రజల సహకారంతో గ్రామం, ప్రాంతం నేరరహితంగా ఉండేలా కృషి చేస్తానని తెలిపారు..

# లింగాల ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన జగదీశ్వర్ రెడ్డి



**లింగాల మేజర్‌న్యూస్:** లింగాల మండలం కర్నూల్ రేంజ్ డీ ఐ జీ. కోవే,ప్రవీణ్ ఆదేశాల మేరకు మరియు కడప జిల్లా ఎస్పీ నశికేతన్ విశ్వనాథ్ సూచనల మేరకు లింగాల పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐ గా డి.జగదీశ్వర్ రెడ్డి పదవి బాధ్యతలు చేపట్టారు. ఎస్ఐ జగదీశ్ రెడ్డి మాట్లాడుతూ లింగాల మండలంలోని ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరిస్తానని ఆయన అన్నారు. అలాగే లింగాల మండలంలో సాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

# సి. పి. బ్రౌన్ గ్రంథాలయ వారోత్సవాల నిర్వహణ



**వై.వి.యు.. పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్ :** ఈనెల 12,న తెలుగు సూర్యుడు సి.పి .బ్రౌన్ 142 వ వర్ధంతిని పురస్కరించుకొని యోగివేమన విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్, భాధ్య కుల సచివులు ఆచార్య పి. పద్మ, సంచాలకులు ఆచార్య జి పార్వతి ల ఆధ్వర్యంలో ఈనెల 6,వ తేదీ నుండి 12వ తేదీ వరకు సిపి బ్రౌన్ గ్రంథాలయ వారోత్సవాలను నిర్వహించటం జరిగింది. అందులో భాగంగా రెండవ రోజు ఆదివారం నాడు ఉదయం 9, 10. తరగతుల విద్యార్థులకు ఆయన జీవితం ... సాహిత్యం పై వక్తృత్వ పోటీని నిర్వహించింది.. ఈ కార్యక్రమానికి తెలుగు అధ్యాపకులు కంది మల్ల రాజారెడ్డి, ఎస్. సుబ్బరాయుడు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు.... ఈ సందర్భంగా బాల వికాస్ శ్రీ మారుతి సి.జి.ఆర్. పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు ప్రసంగించారు.. సోమవారం ఉదయం 9 గంటలకు మూడు, నాలుగు, ఐదు తరగతుల విద్యార్థులకు నచ్చిన చిత్రం గురించి చిత్రలేఖన పోటీ నిర్వహింప బడుతుందని తెలిపారు..

# కల్తీ లేని మాంసం విక్రయించాలి



**వేంపల్లె మేజర్‌న్యూస్:** వినియోగదారులకు కల్తీ లేని మాంసం విక్రయాలు చేయాలని స్థానిక పంచాయతీ ఇఓ నాగభూషణం రెడ్డి, దుకాణదారులకీ ఆదేశించారు. ఆదివారం ఆమ్ఆద్మీపార్టీ జిల్లా కోఆర్డినేటర్ రహంతుల్లా, ఇఓ నాగభూషణం రెడ్డి మటన్ మాంసం దుకాణాల్లో తనిఖీలు నిర్వహించారు. అనంతరం పలు సలహాలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వినియోగ దారులకీ నాణ్యమైన మాంసం అమ్మాలని, అలా కాకుంటే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. మాంసం విక్రయాలపై నిరంతరం నిఘా ఉంచామని, ప్రజా ఆరోగ్య దృష్ట్యా చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆప్ సభ్యులు గౌస్, పీరుబాషా, పంచాయతీ సిబ్బంది అల్లాబకష్, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనం నుంచి కిందపడి మహిళకు తీవ్రగాయం

### స్పీడ్ బ్రేకర్ వద్ద ప్రమాదం మహిళ ఆస్పత్రికి తరలింపు




**వల్లూరు మేజర్‌న్యూస్ :** కడప–తాడిపత్రి జాతీయ రహదారిలో వల్లూరు మండలంలోని తప్పెట్ల గ్రామం సమీపంలో ఆదివారం ఉదయం జరిగిన ప్రమాదంలో ఓ మహిళకు తీవ్ర గాయాలు అయ్యాయి, కమలాపురం మండలంలోని సదిపిరాళ్ల గ్రామానికి చెందిన దంపతులు తమ ఇద్దరు పిల్లలతో ద్విచక్ర వాహనంపై కడపకు వెళ్తుండగా, తప్పెట్ల వద్ద స్పీడ్ బ్రేకర్ దాటే సమయంలో వెనుక కూర్చున్న భార్య అకస్మాత్తుగా కిందపడడంతో ఆమె తలకు వెనుక భాగంలో గాయాలయ్యాయి, సమాచారం అందుకున్న 108 సిబ్బంది అక్కడికి చేరుకుని గాయపడిన మహిళను చికిత్స కోసం కడప రిమ్స్‌కు తరలించారు..

# ట్రాఫిక్ ఎస్ఐగా విష్ణు నారాయణ



**పులివెందుల మేజర్‌న్యూస్:** పులివెందుల పట్టణంలోని అర్బన్ పోలీస్ స్టేషన్ లో ఎస్సైగా పనిచేస్తున్న విష్ణు నారాయణ ట్రాఫిక్ ఎస్సైగా బదిలీ అయ్యారు. ఆదివారం పులివెందుల ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో ఎస్సై విష్ణు నారాయణ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పులివెందుల పట్టణంలో ట్రాఫిక్ అంతరాయం కలగకుండా భారీ వాహనాలు రోడ్లపై ఉంచకూడదన్నారు. అలాగే చిన్న పిల్లల సైతం ద్విచక్రాలు వాహనాలు నడిపిన చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. భారీ వాహనాలు టౌన్ లోకి రాకుండా రింగ్రోడ్డు మార్గంలో వెళ్లాలన్నారు

# సిఐటియు ఆధ్వర్యంలో విరాళాలు సేకరణ



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్లలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు భైరవ ప్రసాద్ ఆధ్వర్యంలో 18వ అఖిలభారత మహాసభలు ఈనెల 31 నుండి 2026 జనవరి 4 వరకు విశాఖపట్నంలో జరుగుతున్నాయని, ఈ మహాసభలకు పట్టణంలోని పురవీధులలో తిరుగుతూ వ్యాపారస్తుల, ప్రజల, కార్మికుల వద్ద ఆర్థిక విరాళాలు సేకరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు రాజు, రత్నం, రఫాల్ మాల్యాద్రి, మేటి సంఘం నాయకులు గౌసియాబేగం బీబీ మేరీ,లక్ష్మమ్మ, వెంకటసుబ్బమ్మ, తప్పెట కళాకారులు ఆంధ్రయ్య, ప్రకాశం, ఓబులయ్య కార్మికులు పాల్గొన్నారు.

## ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మరియు మెషిన్ లెర్నింగ్ అంశంపై జాతీయ సదస్సు



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** స్థానిక వైయస్. అర ఇంజనీరింగ్ కళాశాలలో "సెక్యూరిటీ ఇన్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మరియు మెషిన్ లర్నింగ్ మోడల్స్" అనే అంశంపై పి.యమ్. ఉషా ఫండ్స్, సరూకారంతో జాతీయ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ఎన్.టి టి వరంగల్ ప్రొఫెసర్ సురేష్ బాబు, ప్రొఫెసప్ పాల్ రిసోర్స్ హస్సన్ గా హజరై ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, కుప్యుటర్ విజన్, ఏలటటి, సెక్యూరిటి అంశాలపైన విద్యార్థులకు, రోసెర్చే స్కాలర్స్ క్క అవగాహన కల్పించారు. ఈ సందరరేగా ప్రొఫెసర్ నాగరాజు కన్వీనరేగా వ్యవహరించారు. సదస్సులో సదస్సులో భాగంగా ప్రారంభ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఆచార్య ప్రొఫెసర్ జి.జయచంద్రారెడ్డి ఉపన్యసిస్తూ ఏఐ మాయు మెషిన్స్ గురించి తెలిపారు. వైసే ప్రిన్సిపల్ ఆచార్య కె.వి.రమణయ్య ప్రసంగిస్తూ ఇటువంటి సదస్సులకు వల్ల విద్యార్థిని విద్యార్థులకు సరికొత్త ఆవిష్కరణలకు అవకాశం అభిస్తుందని తెలిపారు. కన్వీనర్ ఆచార్య. నాగరాజు ప్రసంగిస్తూ సదస్సు యొక్క విశిష'తను వివరించారు . ఈ కార్యక్రమానికి కొఆర్డినేటర్లుగా సంయుక్తాచార్యులు ఆర్. ప్రదీప్ కుమార్ రెడ్డి, ఎస్. కిరణ్ లు వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి వివిధ కళాశాలల విద్యార్థిని విద్యార్థులతో పాటూ, కళాశాల అధ్యాపకులు, విభాగ అధ్యాపక మరియు అధ్యాపకేతర బ ృందం విభాగానికి చెందిన విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## దివంగత న్యాయవాది క్రిష్ణారెడ్డి చిత్రపటం ఆవిష్కరించిన హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె. శ్రీనివాసరెడ్డి




**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** ప్రొద్దుటూరు కోర్టు నందు సీనియర్ న్యాయవాదిగా సేవలందించిన స్వర్గీయ ఎస్. క్రిషా?రెడ్డి సేవలకు గుర్తుగా కోర్టు లోని బార్ అసోసియేషన్ లో ఆదివారం ఆయన చిత్ర పటం ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె. శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ క ృషా?రెడ్డి నీతిగా, నిజాయితీగా 64 సంవత్సరాలు న్యాయవాదిగా సేవలందించడం ఆయన గొప్ప వ్యక్తిత్వానికి నిదర్శనం అన్నారు. సీనియర్ న్యాయవాది మెట్టుపల్లి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ క ృషా?రెడ్డి క్రమశిక్షణ కు మారుపేరుగా నిలిచి ఎంతోమంది జూనియర్ న్యాయవాదులకు సలహాలు ఇచ్చి వారిని ప్రోత్సహించారని చెప్పారు. అలాగే ఆయన మనవడు డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఆయన చిన్న చిన్న విషయాలలో సైతం సమయ పాలనను ఖచ్చితంగా పాటించేవారని, క్రీడల పట్ల ఆసక్తి కలిగి, ఇతరులకు సహాయం చేయడంలో ముందుండే వారని చెప్పారు. ఆయన నేర్పిన క్రమశిక్షణ వల్ల ఈ రోజు మేము మంచి స్థాయికి రాగలిగామని చెప్పారు.అలాగే చిత్ర పటం ఆవిష్కరణ చేసినందుకు బార్ అసోసియేషన్ కు కుటుంబ సభ్యుల తరపున క ృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మరో సీనియర్ న్యాయవాది గంగిరెడ్డి చిత్ర పటం ఆవిష్కరణ కూడా జరిగింది. కార్యక్రమంలో ఇతర న్యాయ మూర్తులు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు పి.రామ చంద్రారెడ్డి, సీనియర్ న్యాయవాదులు శ్యామ్ సుందర్ రెడ్డి, ఇ.వి.సుధాకర్ రెడ్డి ,ఇతర న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, కుటుంబ సభ్యులు,బంధు మిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

## కలసపాడు ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన సుభాన్



**కలసపాడు మేజర్‌న్యూస్:-** కలసపాడు పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న ఎస్ఐ తిమోతి పులివెందులకు బదిలీ కావడంతో పులివెందుల పోలీస్ స్టేషన్ లో పనిచేస్తున్న ఎం సుభాన్ కలసపాడు ఎస్సైగా బాధ్యతలు స్వీకరించారు కర్నూల్ రేంజ్ డీ ఐ జీ. కోవే,ప్రవీణ్ ఆదేశాల మేరకు మరియు కడప జిల్లా ఎస్పీ నశికేతన్ విశ్వనాథ్ సూచనల మేరకు కలసపాడు పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐ గా ఎం సుభాన్ పదవి బాధ్యతలు చేపట్టారు. ఎస్ఐ ఎం సుభాన్ మాట్లాడుతూ కలసపాడు మండలంలోని ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరిస్తానని ఆయన అన్నారు. అలాగే కలసపాడు మండలంలో సాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

# జలాంతర్గాముల నిర్మాణంలో భారత్ ప్రగతి

నేడు జలాంతర్గామి దినోత్సవం



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** జలాంతర్గామి నీటిలో మునిగి ప్రయాణం చెయ్యగల వాహనం. వివిధ దేశాల నావికా రక్షణ దళాల్లో జలాంతర్గామి ఒక ముఖ్య భాగం. జలాంతర్గామిని మొదటగా మొదటి ప్రపంచ యుద్ధ కాలంలో విస్తృతంగా ఉపయోగించారు. ప్రత్యర్థులు జలగర్భ మార్గాల ద్వారా దొంగదెబ్బ తీసే అవకాశం ఉందని క్రీ.పూ. 332లోనే గుర్తించాడు అలెగ్జాండర్. అందుకే జలాల కింద కూడా పహారా కాయాలని అనుచరులను ఆదేశించాడు. ఓ అమోఘమైన ఘంటజాడీ (డైవింగ్ బెల్) ని రూపొందించి దాన్లో ఆయనే స్వయంగా జలాల్లోకి దిగినట్టు ప్రచారంలో ఉంది. పదిహేనో శతాబ్దం చివర్లో.. విఖ్యాత దార్శనికుడైన లియోనార్డో డావిన్సీ.. జల మధ్యంలోకి దూసుకుపోయే సైనిక పాటవం గురించి ప్రస్తావించాడు. ఇంగ్లండ్లో ఉంటున్న డచ్ వైద్యుడు కార్నీలియస్ డ్రబ్బెల్ 1620లో ఎక్కువ సమయం నీటిలోపల ఉండి గొర్రె తోలుతో కప్పిన చెక్క పెట్టెలాంటి దీనిలో- తెడ్డువేసే వారితో సహా మొత్తం 20 మంది ప్రయాణించేందుకు వీలైన తొలి జలాంతర గమన వాహనం సిద్ధం చేశాడు. 1776 సెప్టెంబరులో న్యూయార్క్ ఓడరేవులో మోహరించిన బ్రిటన్ యుద్ధనౌకలపై 'దొంగదాడి'కి అమెరికా సిద్ధం కాగా, ప్రత్యర్థుల కళ్లు గప్పి, వాళ్ల ఓడలకు రంధ్రాలు చేసి, వాటిని ముంచె య్యటం లక్ష్యంగా, యేల్ విశ్వవిద్యాలయం విద్యార్థి డేవిడ్ బుష్నెల్ పైకి కనబడకుండా తాబేలులా నీటిలోనే ప్రయాణించే 'టర్టిల్'ను సిద్ధం చేశాడు. అమెరికాకు చెందిన రాబర్ట్ ఫల్టన్ 1798లో జలాంతర్గామి లోపలి గోడ చుట్టూ మరో పై గోడ నిర్మించి.. మధ్య ఖాళీలో నీరు నింపేలా బలాస్ట్ ట్యాంకులు అమర్చాడు. అమెరికా, రష్యాలు జలాంతర్గాములతోనే ప్రచ్ఛన్న యుద్ధం సాగించిన క్రమంలో . జలాంతర్గాములు డీజిల్ నింపుకోవటం కోసం పైకి రావడం వల్ల శత్రువుల కంటబడటం జరుగగా, ఆ ఇబ్బందిని అధిగమించ డానికి 1954లో అమెరికా మొట్టమొదటి సారిగా అణుఇంధనంతో నెలల తరబడి నీటిలోనే నడిచే 'యుఎస్ఎస్ నాటిలస్'ను, ఆ తర్వాత బాలిస్టిక్ క్షిపణి ప్రయోగ జలాంతర్గాములను రూపొందించింది. భారత నావికాదళం దేశం యొక్క సముద్ర సరిహద్దులను భద్ర పరచుటలో, అంతర్జాతీయ సంబంధాలను విస్తరించుటంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. ఆధునిక భారతీయ నౌకాదళం హిందూ మహాసముద్ర ప్రాంతంలో తన స్థానాన్ని మెరుగు పరిచేందుకు వేగవంతమైన పునర్నిర్మాణంలో భాగంగా ఉంది. భారత నావికా దళంలో తూర్పు కమాండ్ - విశాఖపట్నం, పశ్చిమ కమాండ్ %- % ముంబాయి దక్షిణ కమాండ్ కోచి, అండమాన్ నికోబార్ నావల్ - పోర్ట్ బ్లెయిర్ అనే 4 కమాండ్ లు ఉన్నాయి. 1985 నుండి అణు జలాంత ర్గాములను నిర్మించడానికి కల్పాక్కం వద్ద ఉన్న అణు కేంద్రంతో కలసి నేవి కృషి చేస్తోంది. 1987లో భారత నౌకా దళంలో జలాంతర్గాముల విభాగాన్ని ఏర్పాటు చేశారు. జలాంతర్గాముల నుండి టార్పీడో అను క్షిపణులను ప్రయోగిస్తారు. పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన మొట్ట మొదటి సబ్ మెరైన్ - ఐ ఎన్ ఏస్ షల్కి. 1967 లో డిసెంబర్ 8న భారత నౌకాదళంలో తొలి జలాంతర్గామి ఐ ఎన్ ఏస్ కల్వరి ప్రవేశ పెట్ట బడింది. ప్రపంచంలో అమెరికా, రష్యా, చైనా, ఇంగ్లాండ్, ఫ్రాన్స్, ఆస్ట్రే లియాతో పాటు భారత దేశం ఏడు దేశాలు అణుశక్తితో నడిచే జలాంతర్గాములను కలిగి ఉన్నాయి. కల్వరి తరగతి సబ్మెరైన్ ప్రాజెక్ట్-75లో జలాంతర్గామి తరగతికి చెందిన ఐఎన్ఎస్ కల్వరి, ఖండేరి, కరంజ్ జలాంతర్గాములను మన దేశంలో ఇప్పటికే ప్రారంభించారు. 2023 నవంబర్ చివరి వారంలో ఫ్రాన్స్కు చెందిన నావల్ గ్రూప్తో కలిసి ముంబయి లోని మజాగావ్ డాక్ షిప్ బిల్డర్స్ లిమిటెడ్ నిర్మించిన స్వదేశీ పరిజ్ఞానంతో తయారైన జలాంత ర్గామి ఐఎన్ఎస్ వేలా నావిక దళంలోకి ముంబైలోని నావల్ డాక్యార్డ్లో చీఫ్ ఆఫ్ నేవల్ స్టాఫ్ అడ్మిరల్ కరంబీర్ సింగ్ సమక్షంలో జలప్రవేశం చేసింది. భారత రెండో అణు జలాంతర్గామి 'ఐఎన్ఎస్ అరిఘాత్' 2024 ఆగస్టు 29న నౌకాదళంలో చేరింది. అలా కల్వరిని భారత నౌకాదళంలో ప్రవేశ పెట్టబడిన డిసెంబర్ 8న భారత నావికా దళం జలాంతర్గామి దినంగా జరుపు కుంటుంది. భారతదేశములో జలాంతర్గామి దినోత్సవం ప్రతి సంవత్సరం డిసెంబరు 8 వ తేదీన జరుపుతారు. డిసెంబర్ 1967 లో భారత నౌకాదళంలో ప్రవేశపెట్ట బడిన తొలి జలాంతర్గామి ఐ ఎన్ ఏస్ కల్వరి. కల్వరిని భారత నౌకాదళంలో ప్రవేశ పెట్టబడిన రోజైన డిసెంబర్ 8న జలాంతర్గామి దినంగా భారత నావికాదళం జరుపు కుంటుంది.

# రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** సూరత్ లో నివాసం ఉంటున్న శివపురం వెంకటేశ్వర్లు ధర్మపత్ని మంజుశ్రీ కుమారుడు తరుణ్ కుమార్ సౌజన్యంతో ఆదివారం ప్రొద్దుటూరు రోటరీ క్లబ్ రోటరీ కంటి ఆసుపత్రి దొంతు మురళీక ృష? టీచర్ల ఆధ్వర్యంలో రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించే నైట్ షెల్టర్ లోని నిరుపేదలకు, విద్యార్థి అనాధ శరణాలయం లోని అనాధ విద్యార్థిని విద్యార్థులకు చలి తీవ్రత ఎక్కువగా ఉన్నందువలన వారి ఆరోగ్యాన్ని కాంక్షించి నైట్ షెల్టర్ లోని నిరుపేదలకు 30 విద్యార్థి అనాధ శరణాలయంలోని విద్యార్థిని విద్యార్థులకు 20 దుప్పట్ల పంపిణీ చేశారు. ఈ సందరరేగా ప్రొద్దుటూరు రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ గజ్జల వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ సూరత్ లో నివాసం ఉంటున్న శివపురం వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యుల సౌజన్యంతో ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించడం చాలా ఆనందదాయకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కసిటి హైస్కూల్ ఉపాధ్యాయులు ఆర్యవైశ్య సభ ఉద్యోగుల వర్గం సభ్యులు దొంతు మురళీక ృష? రోటరీ క్లబ్ ఉపాధ్యక్షులు ఎండి అయూబ్ ఖాన్ ట్రెజరర్ దొంతు బాలాజీ రోటరీ ఐ హాస్పిటల్ ట్రెజరర్ టీ బాల సూర్యరావు



మిడ్ టౌన్ రోటరీ క్లబ్ సెక్రటరీ బివి రాజు కొవ్వూరు అశోక్ రెడ్డి బీసీ సమాఖ్య సభ్యులు రమేష్ రాజు అమర్నాథ్ మెడికల్స్ అధినేత ఎం గోపాలక ృష? నైట్ షెల్టర్ నిర్వాహకులు దేవదాసు సిబిఐటి కళాశాల నోవా రోటరాక్ట్ క్లబ్ సభ్యులు రాఘవ చంద్రబాబు మణికంఠ కార్తికేయ విద్యార్థి అనాధ శరణాలయం నిర్వాహకులు కల్లూరు విజయ భాస్కర్ రెడ్డి మేడం ప్రశాంతి నిరుపేదలు మరియు అనాధ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# కడప శిల్పారామంలో సాంస్కృతిక మహోత్సవం





కడప రిమ్స్**మేజర్‌న్యూస్:-** ఆహ్లాదకరమైన వాతావరణంలో, పాలకొండల అంచున వెలసిన మన కడప శిల్పారామం ప్రాంగణంలో సాంస్క ృతిక కళావేదికపై శనివారం సాయంత్రం ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. పద్మాకర్ వారి సహకారంతో, కడప నగరానికి చెందిన సాయిరాం ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థినులు వివిధ న ృత్యాలతో ప్రేక్షకులను అలరించారు. ఈ సందరరేగా బాల కళాకారులు ప్రదర్శించిన శాస్త్రీయ నృత్యాలు, పల్లె జానపదాలు, సినీ నృత్యాలు ప్రేక్షకులను కట్టిపడేశాయి. ప్రత్యేకంగా రామ్మా చిలకమ్మా, రాను బొంబాయికి రాను, గొబ్బియాలో గొబ్బియాలో పాటలకు చేసిన న ృత్యాలు మందహాసాలు పంచాయి. కార్యనిర్వహణను శిల్పారామం పరిపాలన అధికారి ఎస్. క ృష? ప్రసాద్ పర్యవేక్షించారు.

APPSC,TGPSC, DSC, SSC, RRB, POLICE and Other Competitive Exams

# కరెంట్ అఫైర్స్

- ఇటీవల యునెస్కో గ్లోబల్ ఎడ్యుకేషన్ మానిటరింగ్ బృందం ప్రపంచ వ్యాప్తంగా బాలికా విద్యపై ఒక నివేదిక విడుదల చేసింది. దీనిప్రకారం బాలికలు మాధ్యమిక విద్యకు ఎంతమంది దూరంగా ఉన్నారు?
  **13.3 కోట్లు**
- పపంచంలోనే తొలిసారిగా ఏ దేశం జన్యుపరంగా మార్పు చేయబడిన పంది నుండి జీవించి ఉన్న మానవునికి కాలేయ మార్పిడి చేసింది?
  చైనా (71 ఏళ్ళ రోగి 171 రోజులు జీవించాడు)
- విక్రం సారాభాయ్‌తో కలిసి భారత అంతరిక్ష కార్యక్రమానికి పునాది వేసిన పద్మభూషణ్ గ్రహీత ప్రముఖ శాస్త్రవేత్త అనారోగ్యంతో ఇటీవల మరణించారు. అతనెవరు?
  **ఏక్‌నాథ్ వసంత్ చిట్నీస్ (100)**
- భారతదేశంలో మొట్టమొదటి గాజు సస్పెన్షన్ కేబుల్ వంతెన బజరంగ్ సేతు పేరుతో 2025 చివరి నాటికి ఎక్కడ ప్రారంభించబడుతుంది?
  **రిషికేష్ (ఉత్తరాఖండ్)**
- ఇటీవల పురావస్తు శాస్త్రవేత్తలు కువైట్‌లోని ఏ ద్వీపంలో దిల్మున్ నాగరికతకు చెందిన 4,000 సం.ల పురాతన ఆలయాన్ని కనుగొన్నారు?
  **ఫైలాకా ద్వీపం**
- 2025 ఆసియా యూత్ గేమ్స్‌లో యు-18 బాలురు & యు-18 బాలికల కబడ్డీ ఈవెంట్లలో ఏ దేశం బంగారు పతకాలు సాధించింది?
  **భారత్**
- గ్లోబల్ ఫైర్ పవర్ (జీఎఫ్‌పి) ఇండెక్స్ 2025లో భారతదేశం ర్యాంక్ ఎంత?
  **4వ స్థానం**
- ప్రపంచంలోనే అతిపెద్ద చిమ్మట అయిన అట్లాస్ మోత్ (అటాకస్ అట్లాస్) ఇటీవల ఏ రాష్ట్రంలో కనిపించింది?
  **కర్ణాటక**
- గనుల త్రవ్వకాల్లో రాష్ట్రాల పనితీరును మెరుగు పరిచేందుకు భారత ప్రభుత్వం తొలిసారిగా గనుల, మైనింగ్ మంత్రిత్వశాఖ స్టేట్ మైనింగ్ రెడీనెస్ ఇండెక్స్-2025ను విడుదల చేసింది. (రాష్ట్రాలకు ఎ,బి,సి ర్యాంకులు ప్రకటించింది) అయితే 'ఏ' కేటగిరిలో ఉన్న రాష్ట్రాలు ఏవి?
  **మధ్యప్రదేశ్, రాజస్థాన్, గుజరాత్**
- ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన బుల్లెట్ ట్రైన్ సిఆర్450ను ఏ దేశం ఇటీవల ఆవిష్కరించింది?
  **చైనా**
- ఇంటర్నేషనల్ యూనియన్ ఫర్ కన్జర్వేషన్ 2025లో చేరిన దేశాలు ఏవి?
  **తువాలు, గాబన్, మర్షల్ ఐలాండ్స్, జింబాబ్వే, అర్మేనియా & తజికిస్థాన్**
- 2025లో ఐక్యరాజ్యసమితి ప్రకటించిన ప్రపంచ ఉత్తమ పర్యాటక గ్రామం ఏది?
  **బ్లెడ్ స్లోవేనియా**
- ఇటీవల వార్తల్లో నిలిచిన రక్షం-చిట్కుల్ వన్యప్రాణి అభయారణ్యం ఏ రాష్ట్రంలో ఉంది?
  **హిమాచల్ ప్రదేశ్** (ఇటీవల ఇక్కడ అంతర్జాతీయ పక్షి వీక్షణ జరిగింది)
- ట్రాన్స్‌జెండర్ హక్కుల కోసం సమాన అవకాశ విధానాన్ని రూపొందించడానికి సుప్రీంకోర్ట్ నియమించిన కమిటీలో లింగ మార్పిడి హక్కుల కార్యకర్త లక్ష్మె పద్మశాలి నియమితులైనారు. ఆమెది ఏ రాష్ట్రం?
  **కర్ణాటక**
- ఇండియా ఇంటర్నేషనల్ సైన్స్ ఫెస్టివల్ 11వ ఎడిషన్ 2025 డిసెంబర్ 6 నుండి 9 వరకు ఎక్కడ జరుగుతుంది?
  **ఛండీగఢ్**
- 16వ ఆర్థిక సంఘం నివేదిక సమర్పణకు ఎప్పటి వరకు పొడిగించారు?
  **2025 నవంబరు 30**
- ప్రపంచవ్యాప్తంగా కూచిపూడిని ప్రోత్సహించినందుకు గౌరవ బ్రిటీష్ ఎంపైర్ మెడల్ ఎవరికి వచ్చింది?
  **అరుణిమా కుమార్**
- అక్టోబరు 26 నుండి 28 వరకు నిర్వహించిన 22వ ఆసియన్ శిఖరాగ్ర సదస్సు ఏ దేశంలో జరిగింది?
  **మలేషియా**
- ఏడాది కాలంలో తెలంగాణలో 6,52,688 జననాలు నమోదయ్యాయి. 2023 జనవరి 01 నుండి డిసెంబరు 31 వరకు దేశవ్యాప్తంగా జిల్లాల వారీగా



నమోదైన జనన మరణాల వివరాలతో పౌర నమోదు వ్యవస్థ తాజా నివేదికను కేంద్ర హెూం శాఖ విడుదల చేసింది. దీనిలో మొదటి, చివరి స్థానంలో ఉన్న జిల్లాలు?
  **హైదరాబాద్ (76,740), ములుగు (3,134)**
- ఇటీవల భారత దేశ అథ్లెట్ జావెలిన్ త్రో క్రీడాకారుడు భారత సైన్యంలో లెఫ్టినెంట్ కల్నల్ హెూదాను కల్పించారు. అతనెవరు?
  **నీరజ్ చోప్రా** (2016లో నాయబ్ సుబెదార్‌గా సైన్యంలో చేరాడు)
- 92 ఏళ్ళ వ్యక్తి పాల్ బియా ఇటీవల ఏ దేశానికి వరుసగా ఎనిమిదవసారి అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు?
  **కామెరూన్**
- భూమి నుండి 350 మీ. ఎత్తులో ఉన్న (1150 అడుగుల ఎత్తులో) ప్రపంచంలోనే మొట్టమొదటి స్కై స్టేడియంను ఏ దేశం నిర్మించనుంది?
  **సౌదీ అరేబియా**
- భారత వైమానిక దళంలోని ఏ రెండు యుద్ధ విమానాలలో ప్రయాణించిన మొదటి భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చరిత్ర సృష్టించారు?
  **సుఖోయ్-30, రాఫెల్ ఫైటర్ జెట్**
- రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇటీవలి వార్షిక సర్వే ప్రకారం 2024-25 ఆర్థిక సం.లో భారతదేశం యొక్క విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల్లో మొదటి రెండు స్థానాల్లో నిలిచిన దేశాలు ఏవి?
  **అమెరికా, సింగపూర్**
- 2025 ఉర్సులా గుయిన్ ప్రైజ్ ఫర్ ఫిక్షన్‌ను ఎవరు గెల్చుకున్నారు?
  **వజ్ర చంద్రశేఖర్ (శ్రీలంక రచయిత)**
- ఆర్టికల్ 25 ప్రకారం మత స్వేచ్ఛ ఉంటుంది. అయితే ఒక వ్యక్తి ఏ మతాన్ని అనుసరిస్తున్నాడు. విశ్వాసం తదితర అంశాలు గోప్యత కిందకి వస్తాయని సుప్రీంకోర్టు ఏ కేసు సందర్భంగా ఇటీవల వెల్లడించింది?
  **రాజేంద్ర బిహారీ లాల్ వర్సెస్ స్టేట్ ఆఫ్ యు.పి.**
- అంతర్జాతీయ ఫాస్ట్ ఫుడ్ దిగ్గజం మెక్ డొనాల్డ్స్ ఎక్కడ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ (జిసిసి)ని ఏర్పాటు చేసింది?
  **హైటెక్ సిటీ (హైదరాబాద్)**లో 1.56 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో
- ఫైండింగ్ హెూమ్ ఎగైన్ - అవర్ క్వెస్ట్ టు బిలాంగ్ అనే పుస్తక రచయిత ఎవరు?
  **రిచాశర్మ**
- 400 సంవత్సరాల పురాతన హరప్పా కారవాన్ ఫైర్ (హరప్పా సైట్) ను పురావస్తు శాస్త్రవేత్తలు ఇటీవల ఏ రాష్ట్రంలో గుర్తించారు?
  **గుజరాత్**
- వరదలకు సంబంధించి రియల్ టైమ్‌లో సమాచారం అందిస్తున్న భారత తొలి నగరంగా ఏది నిలిచింది?
  **చెన్నై** (2025 అక్టోబరులో అమలులోకి వచ్చింది)
- కేంద్ర ప్రభుత్వం 8వ వేతన సవరణ సంఘం చైర్మన్‌గా ఎవరిని నియమించింది?
  **రంజనా ప్రకాశ్ దేశాయ్**
- ఇటీవల కేంద్ర జలసంఘం (సిడబ్ల్యుసి) వెలువరించిన నివేదిక ప్రకారం భారతదేశంలోని హిమా సరస్సుల నీటి విస్తీర్ణం ప్రాంతం 2011 నుండి మధ్య ఎంత శాతం పెరిగింది?
  **27%**
- ఇటీవల భారత్‌ను సందర్శించిన కాన్‌స్టాన్షన్స్ ఏ దేశ విదేశాంగ మంత్రి
  **సైప్రస్**
- సఖారా ప్రైజ్ 2025 ఎవరికి వచ్చింది?
  **అడ్రెజ్ పోక్టోజట్ & మ్జియా అనుగ్లోబెలి**
- సుప్రీం కోర్టు 53వ ప్రధాన న్యాయమూర్తిగా సూర్యకాంత నియమితులయ్యారు. ఆయన వరకు ప్రధాన న్యాయమూర్తిగా పనిచేస్తారు?
  **2025 నవంబరు 24 నుండి 2027 ఫిబ్ర వరకు**
- స్విస్ టెక్ సంస్థ ఐక్యూ ఎయిర్ నివేదిక ప్ర ఇటీవల అక్టోబరు 2025 అత్యంత కలుషిత న నిలిచిన నగరం ఏది?
  **లాహెూర్ (పాకిస్తాన్), ఢిల్లీ & కోల్‌కత్తా**
- లిథువెనియన్ రచయిత జరోస్లావాస్ మె రచించిన ది లాస్ట్ డే ను కేంద్ర సాహిత్య అ హిందీలోకి ఏ పేరుతో అనువదించింది?
  **యాటిమ్ దిన్**
- ఆసియాలో 11వ సభ్యదేశంగా చేరిన దేశం
  **తైమూర్ లెస్టె**
  47వ సమావేశం అక్టోబరులో మలేసి జరిగింది. థీమ్ - ఇన్‌క్లూజివిటి & సస్టైనబిలి 48,49 సమావేశాలు 2026లో ఫిలిప్పిన్స్‌లో
- అలసానె ఔట్టరా ఏ దేశ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు?
  **ఐవరీ కోస్ట్**
- జిఐ ట్యాగ్ చేయబడిన ఇండి & పులి నిమ్మకాయలను భారతదేశం తొలిసారిగా ఏ ఎగుమతి చేసింది?
  **యుకె** (ఇండి-2023 లో జిఐ ట్యాగ్, కర్ణాటక పులియ - 2025 ఏప్రిల్‌లో తమిళనాడు
- పౌర పాలన (సిటిజన్ గవర్నెన్స్)ను మెరుగుప లక్ష్యంగా రియల్ టైమ్ ఇన్సిడెంట్ మేనేజ సిస్టమ్‌ను ఏ రాష్ట్రం ప్రారంభించింది?
  **తెలంగాణ**
- ట్రకోమా రహిత దేశంగా ఫిజీని ప్రపంచ సంస్థ ఇటీవల ప్రకటించింది. ఫిజీతో ఇప్పటివరకు ఎన్ని దేశాలు ట్రకోమా రహి దేశాలుగా గుర్తింపు పొందాయి? **26**
- అణుశక్తి నడిచే అండర్ వాటర్ డ్రోన్ పోసి ఇటీవల పరీక్షించిన దేశం ఏది? **రష్యా**
- రాష్ట్రీయ ఏక్తా దివస్ (జాతీయ సమైక్యతా దినో ఏ రోజున నిర్వహిస్తారు?
  **అక్టోబరు 31,** (ఇది 150వ జయంతి వల్లభాయ్ పటేల్)
- ప్రపంచంలోనే మొదటి అరుదైన తెల్ల సైబీ లింక్స్ ఏ దేశంలో కనిపించింది?
  **స్పెయిన్**
- టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ ఇటీవల తక్కువ అడ్వాన్స్‌డ్ పిస్టల్ ఇంజిన్ విడిభాగాల యూనిట్‌ను ఎక్కడ ప్రారంభించింది?
  **హైదరాబాద్**



ప్రవీణ్ కుమార్,
కంటెంట్ రైటర్

## వైకాపా కమిటీల నియామక ప్రక్రియ ప్రారంభం



**కడప టౌన్, మేజర్‌న్యూస్:** కడప నగరంలోని సౌత్ జోన్ – 14వ డివిజన్ ప్రకాష్ నగర్ నందు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కమిటీల నియామక ప్రక్రియను మాజీ డిప్యూటీ సీఎం ఎస్.బి.అంజాద్ భాష ప్రారంభించారు.సౌత్ జోన్ అధ్యక్షులు ఐస్ క్రీం రవి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ స్థాయి నుంచే పార్టీని మరింత బలపడేలా కమిటీల నియామకం ప్రజలకు మేలు చేయడమే పార్టీ ప్రధాన లక్ష్యమని తెలిపారు. కడప నగర అభివృద్ధి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమని చెప్పారు. జగనన్న 2.0 ద్వారా ప్రతి కార్యకర్తకు న్యాయం అందేలా చర్యలు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు 24/7 కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ కార్యకర్తలకు ఎలాంటి కష్టం వచ్చినా అండగా నిలిచే నాయకులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉండాలన్నారు. ప్రజల మేలు కోరే ఒకే పార్టీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ కె బాబు, సౌత్ జోన్ మండల అధ్యక్షులు ఐస్ క్రీమ్ రవి, సౌత్ జోన్ అబ్జర్వర్, జిల్లా కార్యదర్శి రమేష్ రెడ్డి, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు వేణుగోపాల్ నాయక్,డివిజన్ అబ్జర్వర్ రూక అశోక్ రెడ్డి, క్రిస్టియన్ మైనార్టీ నగర అధ్యక్షులు విజయ్ కిషోర్, మైనార్టీ రాష్ట్ర కార్యదర్శి జఫ్రుల,మహిళా నాయకులు దీప సోషల్ మీడియా వింగ్ మహేష్, ఐటీ వింగ్ సల్మాన్ పాల్గొన్నారు.

## అట్లూరు ఎస్సైను ఘనంగా సన్మానించిన అరవ శ్రీనువాసుల రెడ్డి



**అట్లూరు, మేజర్‌న్యూస్:** కర్నూల్ రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్, కడప జిల్లా ఎస్పీ షల్కే నచ్చికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు బదిలీలో భాగంగా అట్లూరు మండల పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన నాగకీర్తనను ఆదివారం అట్లూరు మండల టిడిపి క్రియాశీల నాయకులు అరవ శ్రీనివాసుల రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి కేక్‌కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో ఘనంగా సన్మానించి స్వీట్ బాక్స్ అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అట్లూరు మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేయాలని ఎస్సైను కోరారు. ఇక్కడ ఎస్‌ఐగా పని చేస్తూ బదిలీపై వెళ్తున్న బి రామకృష్ణను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో అట్లూరు మండల ఎంపీపీ ఇన్చార్జ్ పోతిరెడ్డి రెడ్డయ్య రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ రాధాకృష్ణరెడ్డి, టిడిపి యువనాయకుడు కొమ్మూరు గురు ప్రసాద్ రెడ్డి, నవీన్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, పొత్తపి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్సైను కలిసిన పలువురు టిడిపి నాయకులు



**అట్లూరు, మేజర్‌న్యూస్:** అట్లూరు మండల పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన నాగ కీర్తనను ఆదివారం అట్లూరు మండల టిడిపి అధ్యక్షుడు మల్లికార్జున రెడ్డి, పంచాయతీ ఛాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొత్తపు మునిరెడ్డి, తెలుగు యువత అధ్యక్షుడు జయకృష్ణారెడ్డి, టిడిపి సీనియర్ నాయకుడు అల్లం వెంకటసుబ్బయ్య, సుధాకర్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి తదితర టిడిపి నాయకులు ఎస్సైను మర్యాదపూర్వకంగా కలిసి పూలబొకే అందజేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు అనంతరం మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేయాలని ఎస్సైను కోరారు.

## ఏ. పి. ఫార్మా కౌన్సిల్ 2025 అసోసియేషన్ ఎన్నికల ప్రచారం




**కడప టౌన్, మేజర్‌న్యూస్ :** కడప పట్టణంలో ఏ. పి. ఫార్మసీ కౌన్సిల్ ఎలక్షన్ సందర్భంగా కడప డిఎంహెచ్ఓ ఆఫీస్ నందు ముఖ్యనాయకులతో మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది.ఏపిజిపి జిల్లా అధ్యక్షులు డా.సిద్దయ్య అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ గ్రాడ్యుయేట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గుదే.కోటేశ్వరరావు, ఏపిపిఎస్ఎస్ ఫౌండర్ మద్దెల. సురేష్ బాబు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఏపిపిసికి యునైటెడ్ రిజిస్టర్డ్ ఫార్మసిస్ట్ అసోసియేన్ నుండి నామినేషన్ చేసిన లుక్కా. నరేష్, కష్ణమరాజు, రాధాకృష్ణ ఇతర నాయకులు, గవర్నమెంట్ ఫార్మసిస్ట్స్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఉద్దేశించి ఏపిజిపి అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కోటేశ్వరరావు మాట్లాడుతూ,, 15 సంవత్సరాలనుండి ఎలక్షన్స్ కోసం ఎంతో కష్టపడ్డాయి అన్ని యూనియన్ లు, ఫలితంగా ఎన్నికలు రానే వచ్చాయి. ఏపిపిసి కి మెంబర్లుగా ఫార్మసీ సంక్షేమ సంఘం నుండి, లుక్కా. నరేష్, నాగ కష్ణమరాజు, రాధాకృష్ణను, ఐపిఏ నుండి కోలా. శ్రావణ్,నల్లిమిల్లి. ఆదిరెడ్డి,, ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ ఫార్మసిస్ట్ అసోసియేషన్ నుండి మాలతి నామినేషన్ చేయడం జరిగింది, ఈ సమావేశంలో పాల్గొన్న ప్రతి ఒక్కరు ఈ ప్యానకు ఓటు వేయడమే కాకుండా మీకు తెలిసిన, మీ దగ్గర ట్రైనింగ్ తీసుకొన్న ప్రతి ఒక్కరి తో ఓటు వేయించి గెలిపించవలసిందిగా కోరుచున్నానన్నారు.ఏపిజిపి డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్ డా.సిద్దయ్య మాట్లాడుతూ ఎలక్షన్స్ లో జయాపజయాలు మామూలే ఈ పానల్ గెలిస్తే పెండింగ్లో వున్న 11 వేల పై చిలుకు రెన్యూవల్స్ పెనాల్టీ లేకుండా పూర్తి చేయిస్తామని, ఫార్మసీ ఇన్స్పెక్టర్ పోస్టులను పూర్తి చేస్తామని ఏపిపిసిఐ కి సొంత బిల్డింగ్ ఏర్పాటు చేయిస్తామని. కొత్త రిజిస్ట్రేషన్ లను 2 రోజులలో పూర్తి చేయిస్తామని, ఫార్మసీ యాక్ట్ 1948 అమలు చేయడంలో పూర్తి బాధ్యతయుతంగా పనిచేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమం లోఫార్మసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు ఉమామహేశ్వర్ రావు, చలపతి, బాలకృష్ణ, ఏపిజిపి నుండి స్టేట్ జాయింట్ సెక్రటరీ శివ ప్రసాద్, ఫార్మసీ ఆఫీసర్స్ జె.ఎస్ రాజు, పద్మావతి, శకుంతల, తదితరులు పాల్గొన్నారు.

## వైయస్సార్సీపి గ్రామ కమిటీల ఎన్నిక

### కష్టపడి పని చేయండి మంచి రోజులు వస్తాయి – ఎమ్మెల్యే డాక్టర్ దాసరి సుధ



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామ కమిటీల ఎన్నిక రచ్చబండ కార్యక్రమాన్ని పోరుమామిళ్ల మండలం గానుగపెంట, ఎస్ వెంకటరామాపురం గ్రామపంచాయతీలలో కమిటీ ఎన్నికలు జరిగాయి ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే డాక్టర్ సుధా, మాజీ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జునరెడ్డిలు పాల్గొని అనంతరం వారు మాట్లాడుతూ జగనన్న ఆదేశాల మేరకు గ్రామ కమిటీలను ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నుకోవాలని, మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వారికి సముచిత స్థానం కల్పిస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరు ఈ ప్రభుత్వం చేస్తున్నటువంటి అవినీతి అక్రమాలను ఎండగట్టాలని, అలాగే ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. రాష్ట్రాన్ని అప్పులపాలు చేస్తున్నారని, రాష్ట్రంలో పండించిన ప్రతి రైతుకు ఏ పంటకు కూడా గిట్టుబాటు ధర లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆర్‌బికేల ద్వారా ఎరువులు, విత్తనాలు సరఫరా చేసామని తెలిపారు. గిట్టుబాటు ధరలు లేకపోతే ప్రభుత్వమే కొనుగోలు చేసేదని ప్రస్తుతం ఆ పరిస్థితి లేదని ప్రతి రంగంలోనూ ఈ ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి అన్యాయం జరుగుచున్నదని పేర్కొన్నారు. కావున ఇప్పుడు మళ్లీ జగనన్నే రావాలని కావాలని ప్రజలు కోరుకుంటున్నారని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు చెన్ను రాజశేఖర్, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు వెంగల్ రెడ్డి, సర్పంచ్ వీరభద్రుడు, ఎంపీటీసీ కృష్ణారెడ్డి, డాక్టర్ బాబు, ఎస్వి రామపురం సర్పంచ్ బాలయ్య, మాజీ సర్పంచులు సంటయ్య,, చిన్న గురయ్యా, రామలక్ష్మయ్య, పెద్ద సుబ్బయ్య, వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైయస్సార్సీపి గ్రామ కమిటీలతో పార్టీని బలోపేతం చేద్దాం



**లింగాల మేజర్‌న్యూస్:** లింగాల మండలం లోని వెల్లిదండ్ల మరియు కర్ణపాపయ్య పల్లె గ్రామంలో ఆదివారం వైయస్సార్సీపి మండల కన్వీనర్ బాబుల్ రెడ్డి ఆధ్వర్యంలో వైయస్సార్సీపి గ్రామ కమిటీలు నిర్వహించారు. కన్వీనర్ బాబుల్ రెడ్డి మాట్లాడుతూ ఈ గ్రామ కమిటీలతో ప్రతి గ్రామంలోనూ నాయకులతో కార్యకర్తలతో కలిసి మన పార్టీలో చురుగ్గా పనిచేసేవారిని ఈ కమిటీ సభ్యులుగా ఎన్నుకొని పార్టీని బలోపేతం చేసి మళ్లీ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేసేంతవరకు నేను సిద్ధం, మీరు సిద్ధమా అని అన్నారు.మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేసి వైసిపి పార్టీ రావాలని ఒక దయ్యంతో పని చేద్దాం మన ప్రభుత్వాన్ని మళ్లీ తెచ్చుకుందాం అని ఆయన అన్నారు. ఎన్నికలలో గెలిచి వైసీపీ సత్తా చాటాలన్నారు.ప్రజలకు కార్యకర్తలకు ఏ ఇబ్బంది కలిగిన మీరు అర్ధరాత్రి ఫోన్ చేసినా సమస్యకు స్పందించి పరిస్కరిస్తాము అని మన కడప ఎంపీ అవినాష్ రెడ్డి అన్నారని ఆయన అన్నారు. ఎంపీపీ రమాదేవి మాట్లాడుతూ ఈ మండల కమిటీ ద్వారా ప్రతి గ్రామంలోనూ మహిళలకు మళ్లీ మన జగనన్న రావాలి మన ఆడపడుచులకు వరాలు జల్లులు కురవాలి అని ఆమె అన్నారు. నియోజకవర్గ రైతు విభాగ కన్వీనర్ సారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామకమిటీల నియామక కార్యక్రమం జరుగుతోందన్నారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన, పనిచేస్తున్న కార్యకర్తలకు సరైన గుర్తింపు ఇవ్వాలనే లక్ష్యంతో జగనన్న ఉన్నారని భవిష్యత్ లో కమిటీ సభ్యులకు అన్ని విధాలుగా ప్రాధాన్యత ఉంటుందని ప్రజలకు మేలు చేయడమే ధ్యేయంగా పార్టీ పనిచేస్తుందన్నారు. నియోజకవర్గ బూత్‌కమిటీ అధ్యక్షులు నాగేందరనాథరెడ్డి మాట్లాడుతూ కమిటీల ద్వారా కూటమి ప్రభుత్వం అరాచకాలను ఎండకడదాం మళ్లీ జగన్ అన్నను ముఖ్యమంత్రినీ చేద్దాం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి మండల నాయకులు వెలిగండ్ల మల్లికార్జునెడ్డి, విశ్వరూప రెడ్డి, భాస్కర్ రెడ్డి, చెన్న కృష్ణారెడ్డి, సర్పంచ్ సుబ్బారెడ్డి, కర్ణపాపయ్యపల్లి, నాగ శేషులరెడ్డి, అమర్నాథ్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి,రామట్ల పల్లె జగన్మోహన్ రెడ్డి, లోపట్నుతల సోషల్ మీడియా కన్వీనర్ రాజీవ్ రెడ్డి, అంకాల్ రెడ్డి, రమణారెడ్డి, గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.